www.eenadupratibha.net

# రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక సంస్థ ఆంధ్రప్రదేశ్

## పోలీస్ కానిస్టేబుల్స్ (ప్రిలిమినరీ) మాదిరి ప్రశ్నపత్రం

**No. of Questions: 200** **Maximum Marks: 200** **Time: 3 Hrs**

**1.** 103వ సైన్స్ కాంగ్రెస్‌కు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) ప్రధానమంత్రి ఈ సదస్సును మైసూరులో ప్రారంభించారు.

2) జనవరి 3 నుంచి 5 రోజుల పాటు జరిగింది.

3) భారత్‌లో దేశీయ అభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర అనే ఇతివృత్తంతో దీన్ని నిర్వహించారు.

4) పైవన్నీ సరైనవే

**2.** 2016 ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను జర్మనీకి చెందిన ఎంజెలిక్ కెర్బర్ గెలుచుకుంది. ఈమె ఎవరిపై గెలుపొందింది?

1) వీనస్ విలియమ్స్ 2) సెరెనా విలియమ్స్ 3) మరియా షరపోవా 4) సానియా మీర్జా

**3.** గుడ్డు తెల్లసొనలో ఉండే ప్రొటీన్ పేరు ఏమిటి?

1) గ్లోబిన్ 2) కెరోటిన్ 3) అల్బుమిన్ 4) ఫైబ్రోయిన్

**4.** 2016, జనవరి 18న ఏ రాష్ట్రాన్ని భారతదేశ సేంద్రియ వ్యవసాయ రాష్ట్రంగా ప్రకటించారు?

1) కేరళ 2) గోవా 3) సిక్కిం 4) పంజాబ్

**5.** 2016 ఫిబ్రవరిలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) హెచ్. లక్ష్మీనారాయణ దత్ 2) కె.జి. బాలకృష్ణన్

3) శీల్‌కాంత్ శర్మ 4) డాక్టర్ ఆర్.ఎస్. ఠాకూర్

**6.** 2016, ఫిబ్రవరి 16న భారత్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన క్షిపణిని ఒడిశాలోని చాందీపూర్‌లో ఉన్న ITR నుంచి విజయవంతంగా పరీక్షించింది. ఆ క్షిపణి పేరేంటి?

1) పృథ్వి – 1 2) పృథ్వి – 2 3) అగ్ని 4) అస్త్ర

**7.** 2016, జనవరి 28న కేంద్ర ప్రభుత్వం ఆకర్షణీయ నగరాల పోటీలో తొలి జాబితాలో భాగంగా 20 నగరాలను ప్రకటించింది. కింది ఏ నగరం ఈ జాబితాలో లేదు?

1) విశాఖపట్నం 2) కాకినాడ 3) తిరుపతి 4) చెన్నై

**8.** ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఇటీవల 'ద టర్బులెంట్ ఇయర్' అనే పుస్తకాన్ని న్యూదిల్లీలో ఆవిష్కరించారు. ఈ పుస్తక రచయిత ఎవరు?

1) వై.వి. రెడ్డి 2) ఉర్జిత్ పటేల్ 3) రఘురామ్ రాజన్ 4) ప్రణబ్ ముఖర్జీ

**9.** జాతీయ ఓటరు దినోత్సవం (జనవరి 25) సందర్భంగా ఎన్నికల సంఘం విడుదల చేసిన టోల్‌ఫ్రీ నెంబరు ఏది?

1) 1551 2) 5151 3) 1950 4) 1590

**10.** 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టీ జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా ఏది?

1) శ్రీకాకుళం 2) తూర్పు గోదావరి

3) విశాఖపట్నం 4) విజయనగరం

www.eenadupratibha.net

**11.** కిందివాటిలో సిల్వర్ రెవల్యూషన్ దేనికి సంబంధించింది?

1) కోడిగుడ్లు 2) నూనెగింజల ఉత్పత్తి 3) చేపల ఉత్పత్తి 4) పాల ఉత్పత్తి

**12.** ఆవుపాలు లేత పసుపు రంగులో ఉండటానికి కారణమైన విటమిన్ ఏది?

1) థయమిన్ 2) ఆస్కార్బిక్ ఆమ్లం 3) నియాసిన్ 4) రైబోఫ్లేవిన్

**13.** 2017లో 104వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు ఎక్కడ జరగనున్నాయి?

1) కోల్‌కతా 2) తిరుపతి 3) దిల్లీ 4) ముంబయి

**14.** 2016 రంజీ క్రికెట్ ట్రోఫీ విజేత ఎవరు?

1) సౌరాష్ట్ర 2) కర్ణాటక 3) ముంబయి 4) జమ్మూ కశ్మీర్

**15.** ఆంధ్రప్రదేశ్‌లో కాపులను బీసీల్లో చేర్చే అంశాన్ని అధ్యయనం చేయడానికి నియమించిన కమిషన్ ఏది?

1) జస్టిస్ జీవన్‌రెడ్డి కమిషన్ 2) దాల్వా సుబ్రమణ్యం కమిషన్

3) జస్టిస్ మంజునాథ కమిషన్ 4) జస్టిస్ శంకర కురూన్ కమిషన్

**16.** ఏ రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికల్లో పోటీచేయాలంటే ఇంట్లో మరుగుదొడ్డి కచ్చితంగా ఉండాలనే నియమాన్ని విధించింది?

1) తెలంగాణ 2) బిహార్ 3) త్రిపుర 4) మహారాష్ట్ర

**17.** కింది అంశాలను జతపరచండి.

I) టార్టారిక్ ఆమ్లం A) మూత్రంలో ఉండేది

II) ఆగ్జాలిక్ ఆమ్లం B) ద్రాక్షలో ఉండేది

III) మాలిక్ ఆమ్లం C) టమాటాలో ఉండేది

IV) యూరిక్ ఆమ్లం D) ఆపిల్‌లో ఉండేది

1) I-A, II-B, III-C, IV-D 2) I-A, II-D, III-B, IV-C

3) I-B, II-D, III-A, IV-C 4) I-B, II-C, III-D, IV-A

**18.** 'ఎంటమాలజీ' ఏ అధ్యయన శాస్త్రం?

1) కీటకాలు 2) పక్షులు 3) నేలలు 4) పుష్పాలు

**19.** గూగుల్ ఇండియా, రైల్వేకు చెందిన 'రైల్ టైల్' సంస్థలు సంయుక్తంగా అందిస్తోన్న ఉచిత వైఫై సౌకర్యాన్ని భారతదేశంలో 2016, జనవరి 23న కేంద్ర రైల్వేశాఖ మంత్రి ప్రారంభించారు. భారతదేశంలో మొదటి వేగవంతమైన 'వైఫై' సౌకర్యం ఉన్న రైల్వేస్టేషన్ ఏది?

1) ముంబయి చర్చిగేట్ 2) ముంబయి సెంట్రల్

3) చెన్నై సెంట్రల్ 4) అహ్మదాబాద్

**20.** రిపబ్లిక్ ఆఫ్ సూడాన్ (దక్షిణ సూడాన్) రాజధాని నగరం ఏది?

1) దొదొమా 2) జుబా 3) అల్జీర్స్ 4) కంపాలా

**21.** కిందివాటిలో మధ్య హిమాలయాలుగా పేర్కొనేవి?

1) ట్రాన్స్ హిమాలయాలు 2) హిమాద్రి 3) హిమాచల్ 4) శివాలిక్

**22.** దూద్వా కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) హిమాచల్ ప్రదేశ్ 3) అసోం 4) ఉత్తరాఖండ్

**23.** మన దేశంలో సింహాలకు ప్రసిద్ధి చెందిన గిర్ పర్వతాలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) రాజస్థాన్ 2) గుజరాత్ 3) మిజోరాం 4) అరుణాచల్ ప్రదేశ్

**24.** రోమన్ దేశస్థులు 'అందమైన దేవత'గా పూజించే గ్రహం శుక్రుడు. దీనికి మరో పేరు?

1) గాడ్ ఆఫ్ వార్ 2) గాడ్ ఆఫ్ బ్లూమ్ స్ప్రింగ్

3) రూలర్ ఆఫ్ గాడ్, మెన్ 4) రూలర్ ఆఫ్ పవర్

**25.** కింది అంశాలను జతపరచండి.

I) మెక్‌మోహన్ రేఖ A) భారత్ – చైనా మధ్య ఉంది

II) డ్యూరాండ్ రేఖ B) భారత్ – చైనా మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ

III) వాస్తవాధీనరేఖ C) భారత్ – ఇండోనేషియాలను వేరుచేస్తుంది

IV) గ్రేట్ ఛానల్ D) భారత్ – అఫ్ఘనిస్థాన్ మధ్య అంతర్జాతీయ రేఖ

1) I-B, II-D, III-A, IV-C 2) I-B, II-A, III-D, IV-C

3) I-B, II-D, III-C, IV-A 4) I-D, II-C, III-A, IV-B

**26.** మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియాగా దేన్ని పిలుస్తారు?

1) కాన్పూర్ 2) అహ్మదాబాద్

3) కోయంబత్తూర్ 4) విశాఖపట్నం

**27.** కిందివాటి సరైన క్రమాన్ని గుర్తించండి.

1) వసంత రుతువు – హేమంత రుతువు – గ్రీష్మరుతువు – శిశిర రుతువు

2) వసంత రుతువు – హేమంత రుతువు – వర్ష రుతువు – శిశిర రుతువు

3) గ్రీష్మ రుతువు – హేమంత రుతువు – వర్ష రుతువు – శరత్ రుతువు

4) వసంత రుతువు – గ్రీష్మ రుతువు – వర్ష రుతువు – శరత్ రుతువు

**28.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) అధిక ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో జలభాగంలో అల్పపీడనం.

2) అధిక ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో భూభాగంలో అల్పపీడనం.

3) జలభాగాన్ని భూభాగంతో పోలిస్తే నిదానంగా వేడెక్కుతుంది.

4) జలభాగం కంటే భూభాగం తొందరగా వేడెక్కుతుంది.

**29.** కిందివాటిలో సరికానిదేది?

1) సమ పీడన రేఖలు – ఐసోబార్స్ 2) సమ ఉష్ణోగ్రత రేఖలు – ఐసోసెస్మిల్స్

3) సమ వర్షపాత రేఖలు – ఐసోహైట్స్ 4) సమ హిమపాత రేఖలు – ఐసోనిఫ్స్

**30.** నైరుతి రుతుపవనాల కాలంలో తమిళనాడులో పొడిగా ఉండటానికి కారణమేంటి?

1) పవనాలు ఈ ప్రాంతాన్ని చేరుకోకపోవడం

2) ఈ ప్రాంతంలో పర్వతాలు లేకపోవడం

3) ఇది వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉండటం

4) పవనాలు చల్లబడటానికి వీల్లేకుండా ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉండటం

**31.** 9° ఛానెల్ ఏ దీవుల మధ్యగా వెళ్తుంది?

1) మినీకాయ్ – సుహేలి
2) అమిని – సుహేలి దీవి
3) లిటిల్ అండమాన్ – కార్‌నికోబార్
4) లిటిల్ అండమాన్ – దక్షిణ అండమాన్

**32.** నార్కొండం అగ్నిపర్వతం ఎక్కడ ఉంది?

1) ఉత్తర అండమాన్ సమీపంలో
2) దక్షిణ అండమాన్ సమీపంలో
3) మధ్య అండమాన్ సమీపంలో
4) గ్రేట్ నికోబార్ సమీపంలో

**33.** బ్రహ్మపుత్ర నదిని 'ది హంగ్' అని ఎక్కడ పిలుస్తారు?

1) అసోం
2) టిబెట్
3) హిమాచల్ ప్రదేశ్
4) అరుణాచల్ ప్రదేశ్

**34.** అలకనంద, పిండారి నది కలుసుకునే ప్రాంతం ఏది?

1) రుద్ర ప్రయాగ
2) దేవ ప్రయాగ
3) కరన్ ప్రయాగ
4) విష్ణు ప్రయాగ

**35.** కిందివాటిలో భారత్ – పాకిస్థాన్‌ల మధ్య ఉన్న వివాదాస్పద ప్రాజెక్టు ఏది?

1) కిషన్‌గంగా
2) కోసి
3) బాగ్లీహార్
4) తుల్‌బుల్

**36.** కిందివాటిలో గోదావరి నదిపై లేని ప్రాజెక్టు ఏది?

1) ఇచ్చంపల్లి
2) జూరాల
3) శ్రీరాంసాగర్
4) బాబ్లీ

**37.** ఆంధ్రప్రదేశ్‌లో పొడవైన జాతీయ రహదారి ఏది?

1) NH – 7
2) NH – 6
3) NH – 16
4) NH – 9

**38.** ప్రపంచంలో అత్యధిక రైలుమార్గ సాంద్రత ఉన్న ప్రాంతం?

1) అమెరికా
2) పశ్చిమ యూరప్
3) జపాన్
4) రష్యా

**39.** కిందివాటిలో భారతదేశంతో అత్యధిక భూ సరిహద్దు ఉన్న దేశం ఏది?

1) బంగ్లాదేశ్
2) చైనా
3) మయన్మార్
4) శ్రీలంక

**40.** కిందివాటిలో సరికాని జత ఏది?

1) క్షయ – BCG
2) పచ్చకామెర్లు – సాన్‌వాక్
3) తట్టు – DPT
4) గవదబిళ్లలు – MMR

**41.** జాతీయ జెండా పేరు వినగానే ఇంటర్ చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థి మనసులో జెండా ఆకారం, దానిలోని రంగులు మెదిలాయి. అయితే దీనికి కారణమైన మెదడు సంబంధ భాగం ఏది?

1) హైపోథాలామస్
2) అనుమస్తిష్కం
3) మస్తిష్కం
4) మజ్జాముఖం

**42.** సువాసన కోసం బిర్యానీ తయారీలో ఉపయోగించే "అత్తర్ పూల్" అనే సుగంధ ద్రవ్యం ఒక రకమైన...

1) శైవలం
2) శిలీంధ్రం
3) నీటి మొక్క
4) లైకెన్

**43.** "నింబిన్" అనే ఆల్కలాయిడ్ ఏ రాష్ట్ర వృక్షం నుంచి దొరుకుతుంది?

1) కర్ణాటక
2) తెలంగాణ
3) ఆంధ్రప్రదేశ్
4) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

**44.** కాంగ్రెస్ వీడ్ అనే పేరున్న ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమయ్యే ప్రమాదకరమైన కలుపు మొక్క ఏది?

1) దతూర
2) వెంపలి
3) పార్థీనియం
4) గన్నేరు

**45.** ప్రపంచంలో మొదటిసారి తయారు చేసిన కృత్రిమ అవయవం ఏది?

1) గుండె 2) మూత్రపిండం 3) ఊపిరితిత్తులు 4) మెదడు

**46.** 80 సంవత్సరాల వయసున్న రామయ్య తన తోటలో దూరంగా ఉన్న మామిడి చెట్లను చూడలేకపోతున్నాడు. అయితే దీన్ని ఏమని పిలుస్తారు?

1) మయోపియా 2) దూరదృష్టి 3) ట్రకోమా 4) గ్లకోమా

**47.** కీళ్లవ్యాధుల్లో ఉపయోగించే 'ఎపిస్ టింక్చర్' అనే ఔషధాన్ని కింది ఏ జీవుల విషం నుంచి తయారు చేస్తారు?

1) కందిరీగలు 2) తేలు 3) తేనెటీగలు 4) దోమలు

**48.** గబ్బిలం ఒక ........

1) సరీసృపం 2) పక్షి 3) ఉభయచరం 4) క్షీరదం

**49.** శరీర నిర్మాణకాలు లేదా Body builders గా పేర్కొనే పోషక పదార్థాలు వేటిలో అధికంగా ఉంటాయి?

1) టమాటా 2) సోయాబీన్స్ 3) చిలగడదుంప 4) క్యారెట్

**50.** వ్యాక్సినేషన్ పితామహుడైన ఎడ్వర్డ్ జెన్నర్ మొదట ఏ వ్యాధికి 'టీకా'ను తయారు చేశారు?

1) తట్టు 2) క్షయ 3) పోలియో 4) మశూచి

**51.** పూర్తిగా నీటితో నింపిన గాజుసీసాను చల్లబరిచినప్పుడు నీరు గడ్డకట్టే సరికి సీసా పగిలిపోతుంది. కారణం?

1) నీటి కంటే మంచు ఘనపరిమాణం తక్కువ

2) మంచు కంటే నీటి ఘనపరిమాణం ఎక్కువ

3) నీటి కంటే మంచు ఘనపరిమాణం ఎక్కువ

4) నీరు, మంచుల ఘనపరిమాణం ఎక్కువ

**52.** గదిలోని వేడి బయటికి వెళ్లి, చల్లగా మారడం ఉష్ణప్రసారంలో ఏ రకానికి చెందింది?

1) ఉష్ణ సంవహనం 2) ఉష్ణ వహనం 3) ఉష్ణ వికిరణం 4) ఏదీకాదు

**53.** సున్నితమైన గాజు పరికరాలను రవాణా చేసేటప్పుడు వాటి మధ్యలో థర్మాకోల్ లేదా ప్లాస్టిక్ పదార్థాన్ని దేన్ని తగ్గించడానికి అమరుస్తారు?

1) బలం 2) ప్రచోదనం 3) ద్రవ్యవేగం 4) బలభ్రామకం

**54.** చలికాలంలో జంతువులు శరీరాన్ని దగ్గరగా ముడుచుకోవడానికి కారణం?

1) వైశాల్యం తగ్గి, ఉష్ణ నష్టం తగ్గుతుంది.

2) వైశాల్యం తగ్గి, ఉష్ణ నష్టం పెరుగుతుంది.

3) ఉష్ణ ప్రసారం ఉండదు.

4) ఏదీకాదు

**55.** ఆకుపచ్చని పత్రాలను ఎర్రని కాంతిలో చూసినప్పుడు అవి ఏ రంగులో కనిపిస్తాయి?

1) ఎరుపు 2) ఆకుపచ్చ 3) పసుపు 4) నలుపు

**56.** ఏ కిరణాల సాయంతో నకిలీ డాక్యుమెంట్లు, కరెన్సీ నోట్లను గుర్తిస్తారు?

1) అతినీలలోహిత కిరణాలు 2) పరారుణ కిరణాలు

3) మైక్రో తరంగాలు 4) లేజర్ కిరణాలు

www.eenadupratibha.net

**57.** పాము కాటుకి గురైన వ్యక్తిలోకి ప్రవేశించే లోహం ఏది?

1) నికెల్ 2) ఆర్సెనిక్ 3) గాలియం 4) ఆస్మియం

**58.** కిటికీ అద్దాలు, గాజుసీసాల తయారీకి ఏ రకం గాజును ఉపయోగిస్తారు?

1) బోరో సిలికేట్ 2) ఫ్లింట్ 3) పైరెక్స్ 4) సోడా (మెత్తటి గాజు)

**59.** ఫ్రక్టోజ్ సాపేక్ష తియ్యదనం ఎంత?

1) 173 2) 100 3) 74 4) 16

**60.** వంట గ్యాస్‌లో ఉండే ప్రధాన వాయువు ఏది?

1) మీథేన్ 2) బ్యూటేన్ 3) ప్రొపేన్ 4) ఈథేన్

**61.** సైన్య సహకార పద్ధతికి అంగీకరించిన మొదటి భారతీయ పాలకుడు ఎవరు?

1) మైసూరు పాలకుడైన కృష్ణరాజ అడయార్

2) అయోధ్య నవాబు సాదత్ అలీఖాన్

3) హైదరాబాద్ నిజాం అలీఖాన్

4) మొగల్ చక్రవర్తి రెండో షా అలం

**62.** వారన్ హేస్టింగ్స్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన పౌర న్యాయస్థానాలు ఏవి?

1) మఫసిల్ దివానీ అదాలత్‌లు

2) మఫసిల్ ఫౌజ్‌దారీ అదాలత్‌లు

3) సదర్ దివానీ అదాలత్‌లు

4) సదర్ నిలోమత్ అదాలత్‌లు

**63.** శాతవాహనుల కాలం నాటి గుడిమల్లం శివలింగం ఏ జిల్లాలో ఉంది?

1) గుంటూరు 2) కరీంనగర్ 3) చిత్తూరు 4) శ్రీకాకుళం

**64.** జలియన్‌వాలాబాగ్ హత్యాకాండకు నిరసనగా తన 'సర్' లేదా 'నైట్‌హుడ్' బిరుదును త్యజించిందెవరు?

1) మహాత్మా గాంధీ 2) జవహర్‌లాల్ నెహ్రూ

3) బంకించంద్ర ఛటర్జీ 4) రవీంద్రనాథ్ ఠాగూర్

**65.** కిందివాటిని జతపరచండి.

| రాజులు | బిరుదులు |
|---|---|
| I) గౌతమీపుత్ర శాతకర్ణి | A) లాఖ్‌బక్ష్ |
| II) శ్రీకృష్ణ దేవరాయలు | B) అలంఘీర్ |
| III) ఔరంగజేబ్ | C) ఏకబ్రాహ్మణ |
| IV) కుతుబుద్దీన్ ఐబక్ | D) ఆంధ్రభోజుడు |

1) I-C, II-A, III-B, IV-D 2) I-D, II-B, III-C, IV-A

3) I-C, II-D, III-B, IV-A 4) I-D, II-A, III-B, IV-C

**66.** మగధ రాజధాని పాటలీపుత్ర నగరాన్ని ఎవరు నిర్మించారు?

1) బింబిసారుడు 2) అశోకుడు 3) అజాతశత్రువు 4) సముద్రగుప్తుడు

**67.** అనిబిసెంట్ 1917లో ఎక్కడ జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించారు?

1) లాహోర్ 2) కరాచీ 3) కలకత్తా 4) అమృత్‌సర్

**68.** కిందివాటిని జతపరచండి.

| జాబితా - 1 | జాబితా - 2 |
|---|---|
| I) కళింగ యుద్ధం | A) 1794 |
| II) రెండో పానిపట్టు యుద్ధం | B) 1557 |
| III) కాణ్వా యుద్ధం | C) 1527 |
| IV) ప్లాసీ యుద్ధం | D) 1556 |
| V) పద్మనాభ యుద్ధం | E) క్రీ.పూ. 261 |

1) I-E, II-A, III-D, IV-C, V-B

2) I-E, II-B, III-C, IV-D, V-A

3) I-E, II-D, III-A, IV-B, V-C

4) I-E, II-D, III-C, IV-B, V-A

**69.** హరప్పా నాగరికతలో గొప్పదైన ధాన్యాగారాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) రోపర్ 2) హరప్పా

3) కాలిబంగన్ 4) మొహంజోదారో

**70.** మోప్లా తిరుగుబాటు (1921) ఎక్కడ జరిగింది?

1) కశ్మీర్

2) కేరళ

3) నార్త్ - వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్

4) అసోం

**71.** క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా 'డూ ఆర్ డై'అనే నినాదాన్ని ఎవరు ఇచ్చారు?

1) భగత్‌సింగ్ 2) మహాత్మాగాంధీ

3) సుభాష్ చంద్రబోస్ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**72.** కిందివాటిని జతపరచండి.

| వ్యక్తులు | ప్రత్యేకతలు |
|---|---|
| I) బిపిన్ చంద్రపాల్ | A) ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ స్థాపన |
| II) అరవింద్ ఘోష్ | B) ఇండియన్ ఇండిపెండెన్స్‌లీగ్ స్థాపన |
| III) రాస్ బిహారీ బోస్ | C) పారదర్శక, ట్రిబ్యూన్ పత్రికల స్థాపన |
| IV) సుభాష్ చంద్రబోస్ | D) సావిత్రి, లైఫ్ డివైన్ లాంటి రచనలు |

1) I-C, II-D, III-B, IV-A 2) I-D, II-B, III-C, IV-A

3) I-D, II-C, III-B, IV-A 4) I-C, II-D, III-A, IV-B

**73.** కిందివాటిని జతపరచండి.

| కవులు | రచనలు |
|---|---|
| I) వసుమిత్రుడు | A) బృహత్కథ |
| II) కాళిదాసు | B) మహావిభాష్య సూత్ర |
| III) గుణాఢ్యుడు | C) రఘువంశం |
| IV) అశ్వఘోషుడు | D) బుద్ధచరిత |

1) I-B, II-C, III-D, IV-A    2) I-B, II-C, III-A, IV-D
3) I-A, II-B, III-C, IV-D    4) I-A, II-C, III-D, IV-B

**74.** 'మెహర్' అనే బంగారు నాణేలను ముద్రించిన రాజు?
1) నానా ఫడ్నవీస్    2) టిప్పు సుల్తాన్    3) రెండో బాజీరావు    4) హైదర్ అలీ

**75.** రెండో పానిపట్టు యుద్ధ విజయం ద్వారా మొగల్ సింహాసనాన్ని అధిష్ఠించిందెవరు?
1) షేర్షా    2) బాబర్    3) అక్బర్    4) హుమయూన్

**76.** భారతదేశంలో పోర్చుగీసువారు ప్రవేశపెట్టిన పంట ఏది?
1) వేరుశనగ    2) కాఫీ    3) మిరప    4) పొగాకు

**77.** శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని కారన్‌వాలీస్ ఎవరి సూచన ప్రకారం బెంగాల్, బిహార్‌లో ప్రవేశ పెట్టారు?
1) ముల్లర్    2) సర్ జాన్ షోర్    3) ఇ. బర్క్    4) జాన్ మెక్ పర్సన్

**78.** భారతదేశంలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెట్టిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ డల్హౌసీ    2) వారన్ హేస్టింగ్స్    3) విలియం బెంటింక్    4) లార్డ్ మెకాలే

**79.** ఆధునిక భారతదేశ చరిత్రలో 'స్థానిక స్వపరిపాలనా పిత' గా కీర్తి పొందిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ కానింగ్    2) లార్డ్ కర్జన్    3) లార్డ్ రిప్పన్    4) లార్డ్ మేయో

**80.** భారత రాజ్యాంగ ప్రవేశికను 'భారత జాతికి జాతకచక్రం'గా అభివర్ణించింది ఎవరు?
1) కె.ఎం. మున్షీ    2) అంబేద్కర్    3) ఎర్నెస్ట్ బార్కర్    4) బి.ఎల్. మిట్టల్

**81.** కిందివాటిని జతపరచండి.

| అంశం | అధికరణ |
|---|---|
| I) ప్రాథమిక హక్కులు | A) 324 నుంచి 329 వరకు |
| II) కేంద్ర, రాష్ట్ర సర్వీసులు | B) 343 నుంచి 351 వరకు |
| III) ఎన్నికల యంత్రాంగం | C) 12 నుంచి 35 వరకు |
| IV) అధికార భాషలు | D) 308 నుంచి 323 వరకు |

1) I-C, II-A, III-B, IV-D    2) I-A, II-B, III-C, IV-D
3) I-C, II-D, III-B, IV-A    4) I-C, II-D, III-A, IV-B

**82.** రాష్ట్ర ఆగంతుక నిధి ఎవరి ఆధీనంలో ఉంటుంది?
1) గవర్నర్    2) ముఖ్యమంత్రి
3) ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి    4) హోంమంత్రి

www.eenadupratibha.net

**83.** భారతదేశంలో మొదటి మహిళా గవర్నర్‌గా సరోజినీ నాయుడు ఏ రాష్ట్రంలో విధులు నిర్వర్తించారు?

1) సిక్కిం 2) మధ్యప్రదేశ్ 3) రాజస్థాన్ 4) ఉత్తర్ ప్రదేశ్

**84.** భారతదేశంలో రాజ్యసభ విషయంలో సత్యమైన వాక్యం ఏది?

1) రాజ్యసభను రద్దుచేయడం సాధ్యం కాదు
2) నాలుగేళ్లకు ఒకసారి రద్దు చేయొచ్చు
3) భారత రాష్ట్రపతి రద్దు చేయొచ్చు
4) భారత ఉపరాష్ట్రపతి రద్దు చేయొచ్చు

**85.** భారత ఉపరాష్ట్రపతిని ఎవరు ఎన్నుకుంటారు?

1) రాష్ట్ర శాసన సభ్యులు
2) భారత ప్రజలు
3) పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు
4) కేవలం లోక్‌సభ సభ్యులు

**86.** తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక ఉపాధ్యక్షులు ఎవరు?

1) ప్రణబ్ ముఖర్జీ 2) కె.సి.పంత్ 3) డాక్టర్ లక్డావాలా 4) మధు దండావతే

**87.** ప్రస్తుతం కరెన్సీ ముద్రణలో ఆర్‌బీఐ అవలంబించే కనీస నిల్వల పద్ధతిని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1955 2) 1957 3) 1956 4) 1958

**88.** కిందివాటిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1) నిరంతర ప్రణాళికలు – మొరార్జీ దేశాయ్
2) ఇరవై సూత్రాల కార్యక్రమం – ఇందిరాగాంధీ
3) పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం – రాజీవ్ గాంధీ
4) స్థానిక సంస్థలకు స్వయం ప్రతిపత్తి – వి.పి. సింగ్

**89.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| I) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ | A) సేవల రంగం |
| II) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ | B) వస్తుసేవలను ప్రభుత్వం ఉత్పత్తి చేయడం |
| III) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ | C) వస్తుసేవలను ప్రైవేటు వ్యక్తులు ఉత్పత్తి చేయడం |
| IV) బ్యాంకింగ్ | D) వస్తుసేవలను ప్రైవేటు, ప్రభుత్వం కలిసి ఉత్పత్తి చేయడం |

1) I-D, II-C, III-B, IV-A
2) I-A, II-B, III-C, IV-D
3) I-C, II-D, III-B, IV-A
4) I-C, II-D, III-A, IV-B

**90.** కిందివాటిని జతపరచండి.

| బ్యాంకు | ఏర్పాటైన సంవత్సరం |
|---|---|
| I) అలహాబాద్ బ్యాంక్ | A) 1908 |
| II) బ్యాంక్ ఆఫ్ బరోడా | B) 1925 |
| III) సిండికేట్ బ్యాంక్ | C) 1938 |
| IV) దేనా బ్యాంక్ | D) 1865 |

1) I-D, II-B, III-A, IV-C
2) I-A, II-B, III-C, IV-D
3) I-B, II-D, III-A, IV-C
4) I-D, II-A, III-B, IV-C

**(Q.91 – 92):** Choose the correct synonym to the following words.

**91.** Ludicrous

1) Audacity 2) Arrange 3) Absurd 4) Ostentation

**92.** Pernicious

1) Deadly 2) Curious 3) Gargeous 4) Expensive

**93.** Choose the appropriate meaning word for the given word.

Implicate

1) Make sure 2) Doubt 3) Insult 4) Involve

**(Q.94 – 96):** Choose the most effective word to fill the blank to make the sentence meaningful.

**94.** Everybody should thankful ......... God.

1) to 2) for 3) at 4) by

**95.** Prasad ........ Vijayawada yesterday.

1) left to 2) left for 3) left by 4) left off

**96.** On seeing Indian soldier and the Pakistani army .......

1) ran away 2) ran into 3) ran around 4) ran off

**97.** We must work hard, .......? (Choose the correct question tag)

1) mustn't we? 2) must we? 3) shall we? 4) shan't we?

**98.** Sanskrit is ........... difficult language.

(Choose the correct article)

1) a 2) an 3) the 4) No article

**(Q.99 – 101):** Choose the opposite words for the given words.

**99.** Meticulous

1) panicky 2) thankful 3) lavish 4) careless

**100.** Luminous

1) dark 2) ludicrous 3) unsteady 4) provoking

**101.** Baffle

1) thwart 2) make way 3) confuse 4) check

**102.** Find out the correct meaning of the following phrasal verb which is underlined.

The enemy forces **fell to** the huge Indian army.

1) yielded 2) succeeded 3) stunned 4) defeated

**103.** Choose the correct sentence that has no error.

1) She married with my brother 2) She is married to my brother

3) She is married with my brother 4) She is married my brother

**104.** Identify the part of speech of the underlined word. Ramesh is a **teacher.**

1) noun 2) pronoun 3) verb 4) adjective

**(Q.105 – 109):** Read the following passage and answer the following questions given below it.

Once there lived a rich man. He had a beautiful garden with lovely flowers and sweet- smelling plants. The trees were full of fruits. One day a mischievous bird came to the garden. It plucked off many fruits. It dropped some on the ground. It spoiled the beauty of the garden. The gardener felt sad. He realised the damage. He decided to catch the bird. He spread a net. He hid behind a bush. He waited silently, the bird was caught in the net. He grasped it and was about to kill it. Then the bird spoke politely to him. It praised him. The gardener was pleased. His anger had gone. The bird proposed an argument. It would reveal three golden maxims in return to its freedom. The gardener accepted. The bird told the gardener about the three maxims. The first one was not to believe impossibilities.

The second was not to trust a dishonest person. The third was not to regret over the things could not be set right. As per the agreement, the gardener, set the bird free.

The bird sat on a branch of a near by tree. It laughed at him. It said that it had a huge gem within its tiny body. On hearing this, the gardener wept and beat his brain. He was foolish enough to belive the words of the bird about the gem. Regarding the second rule, he belived the cunning words of the bird and set it free. Finally his trails to recapture it were futile. His repentance could not solve the problem. The gardener was fooled. The tricky bird disappeared. The three maxims which give happiness result in sarrow to the gardener.

**105.** The beauty of the garden was spoiled by..

1) The gardener himself 2) The rich man
3) A mischievous bird 4) Some naughty boys

**106.** The gardener spread a net ....

1) to catch the bird 2) to collect the fruits
3) on the orders of his master 4) to wait silently by the nest

**107.** The second of the three maxims the bird told was ..

1) not to take care of the garden very much 2) not to trust any dishonest person
3) not feel sorry over the past things 4) not to believe impossibilities

**108.** The gardener beat his brain

1) as he could not get the gem from the body of the bird
2) as he help deeply felt sorry for the damage caused by the bird
3) as he was seriously warned by his master
4) for his foolishness in setting the bird free

**109.** The first of the three maxims the bird told was

1) not to take care of the garden very much 2) not trust any dishonest person
3) not to feel sorry over the past things 4) not to believe impossibilities

**110.** Fill in the blank with appropriate helping verb. ..... she sing melodiously?

1) Does 2) Do 3) Did 4) Had

**111.** ఒక తరగతిలోని బాలురకు 1250 మామిడి పండ్లను పంచారు. ప్రతి బాలుడికి ఆ తరగతిలోని బాలుర సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో మామిడి పండ్లు వస్తే, ఆ తరగతిలోని మొత్తం బాలురు ఎంతమంది?

1) 25 2) 45 3) 50 4) 100

**112.** ఒక సమస్య సాధనలో మోక్ష ఒక సంఖ్యను వర్గం చేసి దాన్నుంచి 25ను తీసివేసింది. కానీ, ఆ సమస్యలో మొదట ఆ సంఖ్య నుంచి 25 తీసివేసిన తర్వాత వర్గం చేయాల్సి ఉంది. మోక్ష తప్పు చేసినా సరైన సమాధానమే వచ్చింది. అయితే ఆ సంఖ్య ఏది?

1) 13 2) 38 3) 48 4) 5

**113.** ఒక పరీక్షకు 2000 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 900 మంది బాలురు, మిగిలినవారు బాలికలు. 32% మంది బాలురు, 38% మంది బాలికలు ఆ పరీక్షలో ఉత్తీర్ణులైతే మొత్తం మీద ఆ పరీక్షలో ఉత్తీర్ణులు కానివారి శాతం ఎంత?

1) 35.3% 2) 64.7% 3) 68.5% 4) 70%

**114.** పవన్ యాజమాన్యం అతడి పనితీరు సరిగా లేదని జీతంలో 50% కోత విధించింది. కొన్ని రోజుల తర్వాత పవన్ తన పనితీరు మార్చుకున్నాడు. అప్పుడు అతడి జీతాన్ని 50% పెంచింది. అయితే అతడి జీతంలో నష్టశాతం ఎంత?

1) 0% 2) 25% 3) 2.5% 4) 75%

**115.** $A = \frac{1}{3} B$, $B = \frac{1}{2} C$ అయితే $A : B : C = ?$

1) 1 : 3 : 6 2) 2 : 3 : 6 3) 3 : 2 : 6 4) 3 : 1 : 2

**116.** ఒక స్కూటర్, టీవీ సెట్ ధరల నిష్పత్తి 9 : 7. స్కూటర్ వెల, టీవీ సెట్ కంటే రూ. 12,000 ఎక్కువ. అయితే టీవీ సెట్ వెల ఎంత?

1) రూ. 36,000 2) రూ. 49,000 3) రూ. 56,000 4) రూ. 42,000

**117.** హరి ఒక దుకాణంలో 20% రాయితీతో రెండు జతల దుస్తులు కొన్నాడు. తాను చెల్లించాల్సిన బిల్లుపై దుకాణం యజమానిని మరొక 20% రాయితీ అడగ్గా అతడు 35% తగ్గింపు ధరకు మాత్రమే ఇస్తానని తెలిపాడు. ఈ రెండు సందర్భాల్లో రూ. 22 తేడా వచ్చింది. అయితే బిల్లు మొత్తం ఎంత?

1) రూ. 200 2) రూ. 440 3) రూ. 2200 4) రూ. 1100

**118.** ఒక వస్తువు కొన్న వెల దాని ప్రకటన వెలలో 64%గా ఉంది. దుకాణం యజమాని 12% రాయితీ ఇస్తే అతడికి వచ్చే లాభ శాతం ఎంత?

1) 37.5% 2) 48% 3) 50.5% 4) 52%

**119.** మూడు వేర్వేరు సంఖ్యల్లో మొదటి సంఖ్య రెండో సంఖ్యకు రెట్టింపు, మూడో సంఖ్యలో సగం. మూడు సంఖ్యల సరాసరి 56. అయితే మొదటి, మూడో సంఖ్యల మధ్య తేడా ఎంత?

1) 12 2) 20 3) 24 4) 48

**120.** A, B ల ప్రస్తుత వయసుల నిష్పత్తి 5 : 4, మూడేళ్ల తర్వాత వారి వయసుల నిష్పత్తి 11 : 9 అయితే B ప్రస్తుత వయసు ఎంత?

1) 6 ఏళ్లు 2) 24 ఏళ్లు 3) 48 ఏళ్లు 4) 36 ఏళ్లు

**121.** $5\sqrt{5} \times 5^3 \div 5^{-3/2} = 5^{a+2}$ అయితే a = .....?

1) 4 2) 5 3) 8 4) 6

**122.** ఒక సంఖ్యను 56తో భాగించగా శేషం 29 వచ్చింది. అదే సంఖ్యను 8తో భాగిస్తే వచ్చే శేషం ఎంత?

1) 4    2) 5    3) 6    4) 7

**123.** x, y అనే రెండు సంఖ్యల క.సా.గు. 105, గ.సా.భా. 3, x + y = 36 అయితే $\frac{1}{x} + \frac{1}{y} = ?$

1) 35    2) $\frac{3}{5}$    3) $\frac{4}{35}$    4) $\frac{1}{35}$

**124.** 12, 18, 21, 28 లతో నిశ్శేషంగా భాగించగల 4 అంకెల మిక్కిలి గరిష్ఠ సంఖ్య ఏది?

1) 9848    2) 9864    3) 9828    4) 9836

**125.** కిందివాటిలో ఆరోహణ క్రమంలో ఉన్న భిన్నాలు ఏవి?

1) $\frac{13}{15}, \frac{11}{13}, \frac{9}{11}$    2) $\frac{9}{11}, \frac{11}{13}, \frac{13}{15}$    3) $\frac{11}{13}, \frac{9}{11}, \frac{13}{15}$    4) $\frac{13}{15}, \frac{9}{11}, \frac{11}{13}$

**126.** ఒక పరీక్షలో 90 బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉన్నాయి. సరైన సమాధానానికి 5 మార్కులు ఇస్తారు. తప్పు సమాధానానికి 2 మార్కులు తీసివేస్తారు. పద్మజ ఆ పరీక్షలో అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చి 387 మార్కులు సాధించింది. అయితే ఆమె తప్పు సమాధానం రాసిన ప్రశ్నలు ఎన్ని?

1) 9    2) 18    3) 27    4) 36

**127.** 16 మంది వ్యక్తుల మొత్తం ఆదాయం రూ. 80,800. వారిలో ఒకరి ఆదాయం అందరి సరాసరి ఆదాయంలో 120%. అయితే అతడి ఆదాయం ఎంత?

1) రూ. 5,050    2) రూ. 6,060    3) రూ. 6,160    4) రూ. 6,600

**128.** ఒక భిన్నంలోని లవానికి '2' కలిపి, హారాన్ని '1' పెంచితే ఫలిత భిన్నం $\frac{1}{2}$ కు సమానం. అదే భిన్నంలోని లవాన్ని '1' పెంచి, హారాన్ని '2' కు తగ్గిస్తే ఫలిత భిన్నం $\frac{3}{5}$ కు సమానమైతే అసలు భిన్నం?

1) $\frac{2}{7}$    2) $\frac{3}{5}$    3) $\frac{1}{7}$    4) $\frac{2}{5}$

**129.** ab = 36 ని సంతృప్తిపరిచే నిష్పత్తి ఏది?

1) a : 9 = 4 : b    2) 9 : a = 4 : b    3) a : 18 = b : 3    4) a : 6 = b : 6

**130.** రవి వాడే టీ ధర 20% పెరిగింది. అతడి ఖర్చులో ఎలాంటి మార్పు రాకుండా ఉండాలంటే అతడు 'టీ' వాడకాన్ని ఎంత శాతం తగ్గించాలి?

1) 20%    2) $16\frac{2}{3}$%    3) 25%    4) $14\frac{2}{7}$%

**131.** ఒక పనిలో $\frac{1}{3}$ వ వంతు పనిని 20 మంది 20 రోజుల్లో పూర్తి చేశారు. మిగిలిన పనిని 25 రోజుల్లో పూర్తి చేయాలంటే ఇంకా ఎంత మందిని అదనంగా నియమించాలి?

1) 10    2) 12    3) 15    4) 20

**132.** 8 మంది పురుషులు ఒక పనిని 12 రోజుల్లో చేయగలరు. నలుగురు స్త్రీలు 48 రోజుల్లో, 10 మంది పిల్లలు 24 రోజుల్లో చేయగలరు. అయితే 10 మంది పురుషులు, నలుగురు స్త్రీలు, 10 మంది పిల్లలు ఆ పనిని ఎన్ని రోజుల్లో చేయగలరు?

1) 5    2) 15    3) 28    4) 6

**133.** లేఖ్య పుట్టిన రోజున వాళ్ల నాన్న 36 బెలూన్లు ఊదాడు. వేడుక పూర్తయ్యేసరికి వాటిలో కొన్ని పగిలిపోయాయి. అయితే కిందివాటిలో పగిలిన, పగలని బెలూన్ల నిష్పత్తి కానిది?

1) 1 : 2 2) 3 : 1 3) 2 : 3 4) 1 : 5

**134.** పార్వతి ఒక పనిని 15 రోజుల్లో పూర్తి చేస్తుంది. కానీ శిరీష పని సామర్థ్యం పార్వతి కంటే 50% ఎక్కువ. అయితే ఆ పనిని పూర్తి చేయడానికి శిరీషకు ఎన్ని రోజులు పడుతుంది?

1) 10 2) $10\frac{1}{2}$ 3) 12 4) $7\frac{1}{2}$

**135.** ఒక రైలు దాని సాధారణ వేగంలో $\frac{7}{8}$ వ వంతు వేగంతో ప్రయాణించడం వల్ల 10 నిమిషాలు ఆలస్యం అయ్యింది. అయితే అదే రైలు దాని సాధారణ వేగంతో మొత్తం దూరం ప్రయాణించడానికి పట్టే కాలమెంత?

1) 80 నిమిషాలు 2) 70 నిమిషాలు 3) 60 నిమిషాలు 4) 56 నిమిషాలు

**136.** ఒక పోలీస్ 100 మీటర్ల దూరంలో దొంగను చూశాడు. అతడిని పట్టుకోవడానికి పోలీస్, తప్పించుకోవడానికి దొంగ ఒకే సమయంలో పరిగెత్తడం ప్రారంభించారు. దొంగ వేగం సెకనుకు 3 మీటర్లు. పోలీస్ వేగం 5 మీటర్లు. అయితే పోలీస్ దొంగను ఎన్ని సెకన్లలో పట్టుకోగలడు?

1) 20 2) $33\frac{1}{3}$ 3) 50 4) 100

**137.** ఫణి కొంత వేగంతో కొంత దూరం తన సైకిల్‌పై ప్రయాణించాడు. కిరణ్ ఆ దూరంలో సగం దూరాన్ని ఫణికి పట్టిన సమయంలో రెట్టింపు సమయానికి చేరుకున్నాడు. అయితే ఫణి, కిరణ్ వేగాల నిష్పత్తి ఎంత?

1) 1 : 2 2) 2 : 1 3) 1 : 4 4) 4 : 1

**138.** రెండు రకాల బియ్యం ధరలు రూ. 8. 00, రూ. 11. 40 పైసలు అయితే వీటిని ఏ నిష్పత్తిలో కలిపితే ఆ మిశ్రమం ధర రూ. 10. 20 పైసలకు సమానమవుతుంది?

1) 4 : 3 2) 3 : 4 3) 2 : 1 4) 2 : 3

**139.** 5% వార్షిక వడ్డీరేటుతో రోజుకి రూ. 1, సాధారణ వడ్డీనిచ్చే అసలు ఎంత?

1) రూ. 730 2) రూ. 3,650 3) రూ. 7,300 4) రూ. 36,500

**140.** రమేష్ రెండు సైకిళ్లను ఒకే ధరకు కొనగా, మొదటి దానిపై 20% లాభం, రెండో దానిపై 20% నష్టం వచ్చింది. అయితే మొత్తం మీద అతడికి లాభమా? నష్టమా? అయితే ఎంత శాతం?

1) 1% నష్టం 2) 2% నష్టం

3) 4% నష్టం 4) లాభం లేదా నష్టం ఉండదు

**141.** ఒక వృత్త వ్యాసార్ధాన్ని 50 శాతం తగ్గిస్తే, దాని వైశాల్యంలో తగ్గుదల శాతం ఎంత?

1) 50% 2) 25% 3) 75% 4) 70%

**142.** 12 మీ. $\times$ 9 మీ. $\times$ 8 మీ. కొలతలున్న గదిలో గరిష్ఠంగా ఎంత ఎత్తున్న స్తంభాన్ని ఉంచవచ్చు?

1) 12 మీ. 2) 17 మీ. 3) 15 మీ. 4) 18 మీ.

**143.** A అనే వ్యక్తి రూ. 21,000 పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించాడు. కొన్ని నెలల తర్వాత B అనే వ్యక్తి రూ. 36,000 పెట్టుబడితో ఆ వ్యాపారంలో చేరాడు. సంవత్సరాంతానికి ఇద్దరి ఆదాయాలు సమానంగా ఉంటే B ఎన్ని నెలల తర్వాత వ్యాపారంలో చేరాడు?

1) 6 2) 5 3) 4 4) 8

**144.** 5 మామిడి పండ్ల సరాసరి ఖరీదు రూ. 6. వాటిలో 3 మామిడి పండ్ల సగటు ధర రూ. 4. అయితే మిగిలిన పండ్ల సగటు ధర ఎంత?

1) రూ. 8 2) రూ. 10 3) రూ. 7 4) రూ. 9

**145.** $\frac{x}{2y} = \frac{3}{2}$ అయితే $\frac{2x + y}{x - 2y}$ = ?

1) $\frac{1}{7}$ 2) 7 3) $\frac{1}{6}$ 4) 6

**146.** A : B = 3 : 4 ; B : C = 6 : 9; C : D = 12 : 19 అయితే A : B : C : D = ?

1) 9 : 12 : 16 : 19 2) 9 : 12 : 18 : 19 3) 6 : 8 : 12 : 19 4) 3 : 4 : 8 : 19

**147.** 300 మి.లీ., పాలలో 40% నీళ్లు ఉన్నాయి. అయితే ఆ మిశ్రమంలో ఇంకా ఎంత నీరు కలిపితే, పాలు, నీళ్ల నిష్పత్తి సమానమవుతుంది? (మి.లీ.లలో)

1) 80 2) 30 3) 60 4) 10

**148.** కొంత సొమ్ము చక్రవడ్డీ ప్రకారం 2 సంవత్సరాల్లో రూ.4840, 3 సంవత్సరాల్లో రూ.5324 అయితే దాని వడ్డీరేటును కనుక్కోండి?

1) 5% 2) 10% 3) 15% 4) $7\frac{1}{2}$ %

**149.** 100 పేజీల పుస్తకంలో యాదృచ్ఛికంగా తెరిచిన పేజీ సంఖ్య, ఒక ప్రధాన సంఖ్య కాకుండా ఉండటానికి సంభావ్యత ఎంత?

1) $\frac{1}{4}$ 2) $\frac{3}{2}$ 3) $\frac{3}{4}$ 4) $\frac{1}{2}$

**150.** $\sqrt{1 + \frac{81}{1600}} = 1 + \frac{x}{40}$ అయితే x విలువ?

1) 9 2) 1 3) 40 4) 41

**151.** రాంబస్‌లోని రెండు కర్ణాలు 6 సెం.మీ., 8 సెం.మీ.లు అయితే రాంబస్ చుట్టుకొలత ఎంత?

1) 16 సెం.మీ. 2) 25 సెం.మీ. 3) 24 సెం.మీ. 4) 20 సెం.మీ.

**152.** మార్చి – 2005లో ఏ తేదీలో శుక్రవారం వస్తుంది?

1) 18 2) 14 3) 6 4) 12

**153.** ఒక పడవ ప్రవాహ దిశలో 24 కి.మీ.ల దూరాన్ని 10 గంటల్లో ప్రయాణించగలదు. అదే దూరాన్ని వ్యతిరేకదిశలో ప్రయాణించడానికి 2 గంటల అదనపు సమయం పట్టింది. అయితే నిలకడ నీటిలో పడవ వేగమెంత? (కి.మీ./గంటల్లో)

1) 2.2 2) 2.8 3) 4 4) 4.2

**154.** 'AUCTION' అనే పదంలోని అక్షరాలు, అచ్చులు కలసి ఉండే విధంగా ఎన్ని అమరికలు ఉంటాయి?

1) 30 2) 48 3) 144 4) 576

**155.** ఒక స్తూపం, శంఖువు భూవ్యాసార్ధాల నిష్పత్తి 3 : 4, ఎత్తుల నిష్పత్తి 2 : 3. అయితే వాటి ఘనపరిమాణ నిష్పత్తి ఎంత?

1) 9 : 8 2) 3 : 13 3) 9 : 16 4) 16: 9

**156.** ఒక వేళ 8 × 9 = 2724, 4 × 2 = 612, 7 × 3 = 921 అయితే 6 × 8 = ......?

1) 1224 2) 2418 3) 1824 4) 1215

**157.** S : 361 : : ? : 576

1) Y 2) T 3) W 4) X

**158.** కిందివాటిలో భిన్నమైంది?

1) CEG 2) JLN 3) FHJ 4) MNP

**159.** కిందివాటిలో భిన్నమైంది?

1) గ్రే 2) ఎరుపు 3) పసుపు 4) వయొలెట్

**160.** PLAY ను QNFI గా రాస్తే FUEL ను ఎలా రాస్తారు?

1) GVJV 2) GWKV 3) EWJV 4) GWJV

**(సూచనలు: 161 – 162):** A, B, C, D, E, F అనే ఆరుగురు కుటుంబ సభ్యులు ఒక కారులో ప్రయాణం చేస్తున్నారు. వారిలో B, D సోదరులు; E, B కి సోదరి. D తండ్రి F. E కూతురు C. F భార్య A.

**161.** B కి A ఏమవుతారు?

1) సోదరి 2) తల్లి 3) వదిన 4) కూతురు

**162.** C కి D ఏమవుతారు?

1) మేనమామ 2) బాబాయి 3) బావ 4) సోదరుడు

**163.** AGES ను 2356 గా, THEM ను 7854 గా రాస్తే GATE ను ఏ విధంగా రాస్తారు?

1) 3285 2) 3258 3) 3275 4) 3257

**164.** $8\frac{4}{7}, 9\frac{6}{6}, 11\frac{5}{5}, 13\frac{8}{4}, ?$

1) $\frac{80}{3}$ 2) $\frac{70}{3}$ 3) $\frac{50}{3}$ 4) 20

**165.** హరికృష్ణ కంటే చిన్నవాడైన బాలకృష్ణ, జయక్రిష్ణ కంటే పెద్దవాడు. మోహనకృష్ణ కంటే చిన్నవాడైన శంకరకృష్ణ, హరికృష్ణ కంటే పెద్దవాడు. అయితే అందరి కంటే పెద్దవాడు ఎవరు?

1) హరికృష్ణ 2) బాలకృష్ణ 3) శంకరకృష్ణ 4) మోహనకృష్ణ

**166.** ముందు N ఉండి తర్వాత U లేని M లు ఎన్ని ఉన్నాయి?

BGLNMUXIJMOPNMUZACHMNJKNUSR

1) 2 2) 1 3) 3 4) 0

**167.** ÷ అంటే –, + అంటే ÷, – అంటే ×, × అంటే + అయితే $12 + 4 \div 3 \times 5 - 9 = ?$

1) 44 2) 45 3) 0 4) –45

**168.** కిషోర్ రాఘవేంద్ర కంటే పొడవు కానీ, రంజిత్ కంటే పొట్టి. రాఘవేంద్ర, హరీష్ ఒకటే ఎత్తు కానీ సాయికిరణ్ కంటే ఎక్కువ ఎత్తు. అయితే హరీష్...

1) కిషోర్‌కు సమానమైన ఎత్తు 2) రాఘవేంద్ర కంటే తక్కువ ఎత్తు

3) రంజిత్ కంటే ఎక్కువ ఎత్తు 4) కిషోర్ కంటే పొట్టి

**169.** ఒక తరగతిలో B పైనుంచి 9వ వాడు, C కింది నుంచి 8వ వాడు, A సరిగ్గా వారిద్దరి మధ్య ఉన్నాడు. B, A ల మధ్య నలుగురు విద్యార్థులుంటే, మొత్తం విద్యార్థులు ఎంతమంది?

1) 22 2) 26 3) 30 4) 32

**170.** cx pio bao అంటే the painters invested; got hdi kgi అంటే difference of money; hdi cx hd అంటే money is invested. అయితే cx ను సూచించే పదం ఏది?

1) painters 2) money 3) invested 4) is

**171.** ab – cba – bcc – aabccb – abc – ba

1) acbaa 2) cbaac 3) caaa 4) cabac

**172.** 21, 28, 29, 36, 38, 45, 48 ? 59, 66

1) 70 2) 65 3) 45 4) 55

**173.** రంజిత్ కాలేజీ నుంచి బయలుదేరి పడమరగా 1 కి.మీ. వెళ్లాడు. ఎడమ వైపు తిరిగి 1.5 కి.మీ. వెళ్లాడు. మళ్లీ ఎడమ వైపు తిరిగి 1 కి.మీ. వెళ్లాడు. చివరగా కుడి వైపు తిరిగి 1.5 కి.మీ. వెళ్లాడు. అయితే బయలుదేరిన స్థానం నుంచి ఇప్పుడు రంజిత్ ఎంత తక్కువ దూరంలో ఉన్నాడు?

1) 5 కి.మీ. 2) 2.5 కి.మీ. 3) 3.5 కి.మీ. 4) 3 కి.మీ.

**174.**




1) 26 2) 25 3) 42 4) 24

**(సూచనలు:175 – 177):**




**175.** కర్మాగారంలో పనిచేసే వారిలో శ్రమించి పనిచేసే యూనియన్ సభ్యులు ఎంతమంది?

1) 5 2) 4 3) 3 4) 6

**176.** శ్రమించి పనిచేసేవారు కాకుండా యూనియన్ సభ్యులు, కర్మాగారంలో పనిచేసేవారు ఎంతమంది?

1) 6 2) 5 3) 4 4) 7

**177.** కర్మాగారంలో పనిచేసేవారు కాకుండా, శ్రమించి పనిచేసే యూనియన్ సభ్యులు కూడా ఉన్నారు. పై పటంలో ఏ అంకె వీరిని సూచిస్తుంది?

1) 3 2) 2 3) 1 4) 4

**178.** కిందివాటిలో మహిళలు, బ్రహ్మచారిణి, టెలివిజన్ ప్రియులను సూచించే వెన్‌చిత్రం ఏది?

1)  2)  3)  4) 

**179.**

| | | |
|---|---|---|
| 30 | 30 | 60 |
| 45 | 60 | ? |
| 90 | 120 | 180 |

1) 90 2) 20 3) 145 4) 45

**(సూచనలు:180 – 182):** కింది 180వ ప్రశ్న నుంచి 182వ ప్రశ్న వరకు మొదట స్టేట్‌మెంట్, ఆ తర్వాత రెండు అసంప్షన్స్ ఉన్నాయి. స్టేట్‌మెంట్‌ను మొదటి అసంప్షన్ మాత్రమే సంతృప్తిపరిస్తే సమాధానం 1 గా, రెండో అసంప్షన్ మాత్రమే సంతృప్తిపరిస్తే సమాధానం 2 గా, రెండూ సంతృప్తి పరచకపోతే సమాధానం 3 గా, రెండూ సంతృప్తి పరిస్తే సమాధానం 4 గా గుర్తించాలి.

**180.** **స్టేట్‌మెంట్:** నీవు ఒకవేళ దరఖాస్తుల సంఖ్యను తగ్గించాలనుకుంటే రిజిస్ట్రేషన్ రుసుమును పెంచు.

**అసంప్షన్స్:** 1) కొంత మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ రుసుము ఎక్కువగా ఉంటే దరఖాస్తు చేయరు.

2) ప్రస్తుతం వున్న రిజిస్ట్రేషన్ రుసుము నామమాత్రంగా ఉంది.

**181.** **స్టేట్‌మెంట్:** భారతదేశంలో అత్యంత ఎక్కువ అమ్మకాలు జరిపిన బైక్ Hero Glamour.

**అసంప్షన్స్:** 1) ఏ బైక్‌ను ఎంతమంది వాడుతున్నారో తెలిసినప్పుడు మాత్రమే ఎక్కువమంది వాడే బైక్‌ను చెప్పవచ్చు.

2) Heroలో అన్ని బైకులను ప్రజలు వాడుతున్నారు.

**182.** **స్టేట్‌మెంట్:** మంజూష, అనూషతో నేను నిరీష పెళ్లికి ఖరీదైన చేతి గడియారాన్ని బహుమతిగా ఇద్దామనుకుంటున్నాను అని చెప్పింది.

**అసంప్షన్స్:** 1) చేతిగడియారాలు పెళ్లి సందర్భంగా ఇవ్వదగిన బహుమతులు.

2) నిరీష, మంజూషని తన పెళ్లికి పిలిచింది.

**183.** 6, 7 గంటల మధ్య ఎప్పుడు రెండు ముళ్లు కలిసి ఉంటాయి?

1) 6 గంటల $31\frac{8}{11}$ ని. 2) 6 గంటల $32\frac{8}{11}$ ని. 3) 6 గంటల $33\frac{8}{11}$ ని. 4) 6 గంటల $4\frac{4}{11}$ ని.

**184.** పరిమాణం A = 35%; పరిమాణం B = 0.7/2 అయితే కింది వాటిలో సరైంది ఏది?

1) పరిమాణం A ఎక్కువ 2) పరిమాణం B ఎక్కువ

3) పరిమాణం A, B లు సమానం 4) నిర్ధారించలేం

**185.**



పై చిత్రంలో భిన్నమైంది ఏది?

1) 1 2) 2, 3 3) 5 4) 4

**186.**



సరైన సమాధానాన్ని గుర్తించండి.



1) 1 2) 2 3) 3 4) 4

**187.** కింది పటంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



1) 10 2) 15 3) 21 4) 12

**188.**




1) 7 2) 25 3) 49 4) 129

**189.** కింది పాచికల్లో అడుగున ఏ అంకె వస్తుంది?




1) 5 2) 6 3) 4 4) 2

**(సూచనలు: 190 – 194)** ఆరుగురు స్నేహితుల బృందం ఆరు ముఖాలున్న టేబుల్ (క్రమ షడ్భుజి) చుట్టూ ఒక్కో భుజం వద్ద ఒక్కొక్కరు ఉండేలా కూర్చున్నారు. రామ్, రమేష్‌కు అభిముఖంగా; జ్యోతి, సీమ పక్కన; సీత, సీమకు అభిముఖంగా ఉన్నా, రామ్ పక్కన కాకుండా అమ్రిత్, రమేష్‌కు మధ్య ఉంది.

**190.** సీత, అమ్రిత్‌కు ఎడమవైపు కూర్చున్నట్లయితే, మరి అమ్రిత్‌కు కుడివైపున ఎవరు కూర్చున్నారు?

1) రమేష్ 2) సీత 3) అమ్రిత్ 4) రామ్

**191.** అమ్రిత్, రమేష్‌ల మధ్య ఎవరు కూర్చున్నారు?

1) రమేష్ 2) రామ్ 3) అమ్రిత్ 4) సీత

**192.** సీత, జ్యోతి ఒకరి స్థానంలోకి మరొకరు మారితే సీతకు అభిముఖంగా ఎవరు కూర్చుంటారు?

1) జ్యోతి 2) రామ్ 3) సీమ 4) రమేష్

**193.** జ్యోతికి అభిముఖంగా ఎవరు కూర్చున్నారు?

1) రమేష్ 2) సీత 3) అమ్రిత్ 4) సీమ

**194.** జ్యోతి, సీతల మధ్య ఎవరు కూర్చున్నారు?

1) రమేష్ 2) రామ్ 3) అమ్రిత్ 4) సీమ

**195.** కింది పటంలో ప్రశ్నార్థకం స్థానంలో ఉండాల్సిన అంకెను కనుక్కోండి.




1) 10 2) 11 3) 12 4) 13

**196.** ఒక రైలులో 1200 మంది మిలిటరీ వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. వారిలో ప్రతి 15 మంది సైనికులకు ఒకరు చొప్పున ఒక నాయకుడు ఉన్నాడు. ఆ సమూహంలోని నాయకుల సంఖ్య ఎంత?

1) 85 2) 80 3) 75 4) 70

**197.** 1990 సంవత్సరం లాంటి క్యాలెండరు మళ్లీ ఏ సంవత్సరంలో వస్తుంది?

1) 2001 2) 2006 3) 2009 4) 2012

**198.** ఒక కోడ్ భాషలో 467 అంటే 'Leaves are green' అని, 485 అంటే 'Green is good' అని, 639 అంటే 'They are playing'. అయితే 'leaves' అనే పదాన్ని సూచించే కోడ్ సంఖ్య ఏది?

1) 4 2) 6 3) 7 4) 3

**199.** డైమండ్‌ను బంగారం; బంగారాన్ని వెండి; వెండిని కెంపు; కెంపును ఎమరాల్డ్ (పచ్చ) అని పిలిచినప్పుడు అన్నిటికంటే చవకైన ఆభరణం ఏది?

1) డైమండ్ 2) వెండి 3) బంగారం 4) కెంపు

**200.** ఒక వరుసలో సరిత కుడివైపు నుంచి 22వ స్థానంలో, ఎడమవైపు నుంచి 19వ స్థానంలో ఉంది. అదే వరుసలో సుస్మిత ఎడమవైపు నుంచి 16వ స్థానంలో ఉంటే కుడివైపు నుంచి సుస్మిత స్థానం ఎంత?

1) 24 2) 25 3) 26 4) ఏదీకాదు

## KEY

1-4; 2-2; 3-3; 4-3 5-1; 6-2; 7-3; 8-4; 9-3; 10-3; 11-1; 12-4; 13-2; 14-3; 15-3; 16-2; 17-4; 18-1; 19-2; 20-2; 21-3; 22-4; 23-2; 24-2; 25-1; 26-3; 27-4; 28-1; 29-2; 30-1; 31-1; 32-1; 33-4; 34-3; 35-3; 36-2; 37-3; 38-2; 39-1; 40-3; 41-3; 42-4; 43-3; 44-3; 45-2; 46-1; 47-3; 48-4; 49-2; 50-4; 51-3; 52-1; 53-2; 54-1; 55-4; 56-1; 57-2; 58-4; 59-1; 60-2; 61-3; 62-1; 63-3; 64-4; 65-3; 66-3; 67-3; 68-4; 69-4; 70-2; 71-2; 72-1; 73-2; 74-2; 75-3; 76-4; 77-2; 78-3; 79-3; 80-1; 81-4; 82-1; 83-4; 84-1; 85-3; 86-4; 87-2; 88-4; 89-3; 90-4; 91-3; 92-1; 93-4; 94-1; 95-2; 96-1; 97-1; 98-1; 99-4; 100-1; 101-2; 102-1; 103-2; 104-1; 105-3; 106-1; 107-2; 108-1; 109-4; 110-1; 111-1; 112-1; 113-2; 114-2; 115-1; 116-4; 117-3; 118-1; 119-4; 120-2; 121-1; 122-2; 123-3; 124-3; 125-2; 126-1; 127-2; 128-1; 129-1; 130-2; 131-2; 132-4; 133-3; 134-1; 135-2; 136-3; 137-4; 138-2; 139-3; 140-3; 141-3; 142-2; 143-2; 144-4; 145-2; 146-3; 147-3; 148-2; 149-3; 150-2; 151-4; 152-1; 153-1; 154-4; 155-1; 156-2; 157-4; 158-4; 159-1; 160-4; 161-2; 162-1; 163-3; 164-4; 165-4; 166-4; 167-2; 168-4; 169-2; 170-3; 171-4; 172-4; 173-4; 174-4; 175-4; 176-4; 177-4; 178-3; 179-1; 180-1; 181-1; 182-4; 183-2; 184-3; 185-3; 186-4; 187-3; 188-2; 189-3; 190-4; 191-4; 192-1; 193-3; 194-1; 195-3; 196-3; 197-1; 198-3; 199-4; 200-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ పోలీస్ అకాడమీకి చెందిన నిపుణులు రూపొందించారు)**